


# టీడీపీ కార్యకర్తను ఆదుకున్న వేమిరెడ్డి దంపతులు



**కోవూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** కోవూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు నిక్కుదల నాగేశ్వరరావు బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారు. వైద్యం అందించాలంటే 25 లక్షలు అవసరమవుతుందని డాక్టర్లు పేర్కొన్నారు. ఇటువంటి దిక్కుతోచని పరిస్థితుల్లో ఆ కుటుంబ సభ్యులు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని ఆశ్రయించారు. కుటుంబ సభ్యుల సమస్య సావధానంగా విన్న ప్రశాంతిరెడ్డి విషయాన్ని ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. తమవంతు సాయంగా వేమిరెడ్డి దంపతులు వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా రూ. 5 లక్షల ఆర్థికసాయం అందించారు. వైద్య అవసరాల కోసం ఈ డబ్బులు సరిపోవని చెన్నైలోని అపోలో వైద్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో వేమిరెడ్డి దంపతులు మానవతా దృక్పదంతో స్పందించి కార్యకర్త అనారోగ్య విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ముఖ్యమంత్రి స్పందించి 8 లక్షల రూపాయలు లెటర్ ఆఫ్ క్రెడిట్ అప్రూవల్ అందించారు. తన భర్త అనారోగ్య సమస్యపై మానవతా దృక్పదంతో స్పందించి చెన్నై అపోలో హాస్పిటల్‌లో వైద్యసేవలు అందిస్తున్న వేమిరెడ్డి దంపతులకు నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## డివిజనుల్లో క్రమం తప్పకుండా డ్రైను పూడికతీత పనులు చేయాలి

### కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి.నారాయణ ఆదేశాల మేరకు స్వచ్ఛ నెల్లూరు సాకారానికై నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నామని, అందులో భాగంగా ప్రతిరోజూ ఇంటింటి చెత్త సేకరణతో పాటుగా అన్ని డ్రైను కాలువలలో పూడికతీత పనులు, మురుగు తొలగింపు, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు కమిషనర్ సూర్యతేజ తెలిపారు. పారిశుద్ధ్య పనులు పర్యవేక్షణలో భాగంగా శనివారం నాడు స్థానిక 45వ డివిజన్ వేదం వారి అగ్రహారం, మిలటరీ కాలనీ, కొండాయపాలెం, రంగనాయకుల పేట, బ్రహ్మానందపురం, గాంధీ గిరిజన కాలనీ కపాడిపాలెం, సంతపేట మార్కెట్టు ప్రాంతాల్లో జరుగుతున్న డ్రైను కాలువలు పూడికతీత పనులను కమిషనర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలంతా బాధ్యతగా భావించి వ్యర్థాలను నిర్దేశించిన చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందజేయాలని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

## మానవతా విలువలు ఉన్న ప్రభుత్వం మాది

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



**కోవూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** మానవతా విలువలు కలిగిన ఏకైక ప్రభుత్వం మాదేనని , మానవతా విలువలు ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. వీపీఆర్ నివాసంలో సోమవారం అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య బాధితులను వెంటనే ఆదుకున్న ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఇటువంటి ప్రభుత్వం కావాలనే ప్రజలు ఓట్లు వేసి గెలిపించారన్నారు. దీపావళి కానుకగా సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ముఖ్యమంత్రి ఉచిత సిలిండర్ల పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ సందర్భంగా కోవూరుకు చెందిన ఎన్. నాగేశ్వరరావుకు 8 లక్షలు, ఎస్‌కే కుర్షీద్‌కు 23,920, ఇందుకూరుపేట వాసి పి. శ్రీరామ్‌కు 4,00689 రూపాయలు, ఏ. రాజేశ్వరమ్మ 28,800 , బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన టి. వెంకటేశ్వర్లుకు 61, 572 రూపాయలు, కొడవలూరు మండల వాసి పి. ఆదిశేషయ్యకు 66,713 రూపాయలు చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కోదూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## పి.ఎమ్ విశ్వకర్మ లబ్దిదారుల పూర్తి వివరాలు సేకరించండి

### అదనపు కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి విశ్వకర్మ యోచన పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల పూర్తి వివరాలను సేకరించి ఆన్లైన్ లో పొందపరచాలని నెల్లూ రు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ వై.ఓ నందన్ సంబంధించిన అధికారులను ఆదేశించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం కాల్ సెంటర్ నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ యోజన అనేది సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రారంభించిన కేంద్ర రంగ పథకమని తెలిపారు. హస్త కళాకారులతో పాటు చేతి వృత్తిదారులకు మద్దతుగా ఏర్పాటు చేసిన ఈ పథకం ద్వారా సులభతర రుణాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, ఆధునిక యంత్ర పరికరాలు అందిస్తూనే డిజిటల్ లావాదేవాల కోసం ప్రోత్స హకాలను అందరించనున్నారని వివరించారు. నగరపాలక సంస్థ పరిధిలో అందుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన అబ్దిదారులను గుర్తించాలని సూచించారు. అందుకు సంబంధించి లబ్దిదారులను నేరుగా ఫోన్ ద్వారా సంప్రదించి పూర్తి వివరాలు సేకరించాలని అదనపు కమిషనర్ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.పి.ఆర్.ఓ బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఇంటూరి

### గత ప్రభుత్వంలో నియోజకవర్గంలోని పంచాయతీల్లో జరిగిన అక్రమాలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే ఇంటూరి



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ని కలెక్టర్ కార్యాలయంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం కలిశారు. కందుకూరు నియోజకవర్గంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొన్ని పంచాయతీలలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వంలో ముఖ్యంగా వైసీపీ సర్పంచ్‌లు ఉన్న కొన్ని పంచాయతీలో శానిటేషన్ చేయకుండా, వీధి లైట్లు, రోడ్లు వేయకుండా అధికారులను అడ్డంపెట్టుకొని అప్పటి అధికార పార్టీ నాయకులు దుర్వినియోగానికి పాల్పడ్డారని, పంచాయతీలో పనులు చేయకుండా ఎంబుక్ రికార్డ్స్ చేయించుకుని బిల్లులు విత్‌డ్రా చేయించుకుని పంచాయతీ నిధులు దారి మళ్లించారని ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన పంచాయతీ పనులపై సమగ్ర విచారణ జరిపి నిధులను దారి మళ్లించిన అధికారులను, గత ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన అధికార పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

## తెలుగు దేశం పార్టీ శాస్వత సభ్యతం తీసుకున్న బీద, దగుమాటి



**కావలి, అక్టోబర్ 26 ప్రభాత వార్త** తెలుగుదేశంపార్టీ జీవితకాల సభ్యత్వానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచం ద్రయాదవ్, కావలి ఎమ్మెల్యే దగు మాటి వెంకటకృ ష్ణారెడ్డిలు ఒక్కొక్కరూ లక్షరూపాయలు చెల్లించారు. అందరి ప్రశంశలు అందుకున్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి కార్యాలయంలో శనివారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బీద రవిచంద్రయాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేతలబాటలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, నియోజకవర్గ లీగల్‌సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు, కుదవ సంఘం అధ్యక్షుడు కోట రమేష్, సీనియర్ టిడిపినేతలు తిరివీధి ప్రసాద్, శింగంశెట్టి పద్మావతిశ్రీదేవిలు ఒక్కొక్కరూ లక్షరూపాయలు చెల్లించి టిడిపి జీవితకాల సభ్యత్వాలను తీసుకున్నారు. తెలుగుతమ్ముళ్ల ఆనందోత్సాహాల మధ్య టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచంద్రయాదవ్‌ను ఎమ్మెల్యే దగుమాటి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, అక్టోబర్26, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుండి శనివారం 21,073క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 63.598టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 5, ఎన్ఎఫ్‌సికి 300, పెన్నా డెల్టాకు 50, కండలేరు వరదకాలువకు 10వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 98.558మీటర్ల మేర నీటి మట్టం నమోదైనట్లు జలాశయం అధికారులు తెలిపారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన సోమిరెడ్డి



**నెల్లూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని వేదాయపాలెంలో ఉన్న సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కార్యాలయం లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త, అభిమాని సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. రూ.100తో టీడీపీ సాధారణ సభ్యత్వం పొందితే గౌరవంతో పాటు భీమా సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఆసక్తి కలిగిన వారు లక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వం కూడా తీసుకోవచ్చని ఆయన తెలిపారు. నవంబర్ 21న సాగునీటి సంఘాల ఎన్నికలు జరగబోతు న్నాయి. ఆ వెంటనే డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమి టీల ఎన్నికలు జరుగుతాయని, ప్రాథమిక సహకార పరపతి సంఘాలకు కూడా ఆరేడు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయన్నారు. వైసీపీ పాలనలో జరిగినన్ని నేరాలు: ఘోరాలు చరిత్రలో ఇప్పటి వరకు జరగలేదన్నారు. ప్రజలను బ్లాక్ మెయిలింగ్ చేసి జీవితకాలం వారికి బానిసలుగా బతకాలనే ఉద్దేశంతో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారని ఆరోపించారు. దుర్మార్గమైన ఆ యాక్టును కూటమి ప్రభుత్వం అధి కారంలోకి రాగానే రద్దు చేసిందని వివరించారు. ఎవ రు కోరని రీ సర్వేను వైసీపీ పాలనలో చేపట్టి రెవె న్యూ రికార్డులను తప్పుల తడకగా మార్చారని చంద్రమోహన్‌రెడ్డి వెల్లడించారు. ఆ తప్పులను సరిదిద్దడానికి మా ప్రభుత్వం ఊరూరా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందన్నారు. ఐదేళ్లుగాపశు సంపదను కూడా వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఇప్పుడు మళ్లీ ఊరూరా పశువైద్యశిబిరాలు నిర్వహించి మేకలు, గొర్రెలు, పొట్టేళ్ల తదితర పశువులకు వేలాది విలువైనమందులను ఉచితంగా అందిస్తున్నామ న్నారు. 90శాతం సబ్సిడీపై గోకులాలు, మినీ గోకులాలను మంజూరు చేస్తున్నామని చెప్పారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని మా ప్రభుత్వం అమలు చేయబోతుం దన్నారు. ఓట్ల కోసం నోరు తెరిస్తే నా తల్లి నా అక్క, నా చెల్లి, నా అవ్వ, నా తాత, నా అన్న, నా తమ్ముడు అంటూ జగన్‌మోహన్‌రెడ్డి బీరాలు పలికాడని విమర్శించారు. ఇప్పుడు డబ్బుల కోసం సొంత తల్లి, చెల్లికే ద్రోహం చేస్తున్నాడని సోమిరెడ్డి మండిపడ్డాడు. సరస్వతీ పవర్ కంపెనీ ఆస్తులను 3 భాగాలు చేసి ఒక భాగం జగన్‌మోహన్ రెడ్డి, రెండో భాగం షర్మిలకు, మూడో భాగం బాధిత రైతులకు ఇచ్చి సెటిల్ చేసుకోవాలని జగన్‌మోహన్ రెడ్డికి సూచిస్తున్నానని తెలిపారు.

# పెండింగ్ కేసులపై దృష్టి పెట్టండి

### విజిబుల్ పోలీసింగ్‌కి ప్రాధాన్యత

### జిల్లా ఎస్పి జి. కృష్ణకాంత్



**నెల్లూరు క్రైం, అక్టోబర్ 26, ప్రభాతవార్త** దర్యాప్తు పెండింగ్ ఉన్న గ్రేవ్ కేసులపై సత్వర పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని, పారదర్శకంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పి జి. కృష్ణకాంత్ పోలీస్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు శనివారం జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, బ్లాక్ స్పాట్ల వద్ద అవసరమైన వార్నింగ్ సిగ్నల్ లైట్లు, సూచక బోర్డులను, స్టాపర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎటువంటి ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ షాపులు ఏర్పాటు చేసుకొని విక్రయించుకోవాలని కోరారు. రౌడీ షీటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని స్పష్టం చేశారు. ప్రధాన కూడళ్ళు, వ్యాపార సముదాయాల వద్ద తప్పక సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, విజిబుల్ పోలీసింగ్ ప్రాధాన్యతనిస్తూ విలేజ్ విజిటింగ్ చేయాలని, డ్రంక్, డ్రైవ్, ఈవ్ టీజింగ్, బహిరంగ మధ్యపానంపై దృష్టి పెడితే దాదాపు నేరాలు నియంత్రించవచ్చని వివరించారు. మహిళలు, చిన్నారుల సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, పోలీస్ శాఖ పై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని కోరారు. సైబర్ క్రైమ్స్ వలన జరిగే నేరాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మిస్సింగ్ కేసులోనూ, ప్రాపర్టీ నేరాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వెంటనే ఛేధించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్‌పితో పాటు అడిషనల్ ఎస్పి (అడ్మిన్), సిహెచ్ సౌజన్య, అడిషనల్ ఎస్పి ఏఆర్ జి. మునిరాజ, ఎస్‌బి, టౌన్, రూరల్, కావలి, ఆత్మకూరు, కందుకూరు, డిఎస్పిలు, ఇతర జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# టిడిపిలో కార్యకర్తే రాజు : అబ్దుల్ అజీజ్





**బుచ్చి అక్టోబర్ 27 ప్రభాతవార్త** దివంగతనేత నందమూరి తారకరామారావు స్థాపించిన టిడిపిలో కార్యకర్తే రాజు అని తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ స్పష్టం చేశారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నేతృతంలో లూటస్‌పాంట్‌లో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సందర్బంగా ఆయన మాట్లాడుతు గతంలో 60 లక్షలు ఉన్న పార్టీ సభ్యత్వం ఈసారి కోటి కావాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ కార్యకర్తలకు గురించి ఆలోచించి వారికి ఏదైనా న్యాయం చేయాలని ఇన్సూరెన్స్ చేయడం జరిగిందని అన్నారు. కార్యకర్తలకు పొరపాటున ఏదైనా జరిగితే ఇన్సూరెన్స్ ద్వారా వారికి ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. టిడిపి లో కార్యకర్తలను ఆదుకునేందుకు అన్ని విధాలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కుటుంబాన్ని చక్కదిద్దుకోలేని అసమర్ధదు రాష్ట్రాన్ని ఏమి పరిపాలిస్తాడని ఆయన విమర్శించారు. ఉచిత ఇసుక పథకం అమలు చేసిన తరువాత ఉచిత ఇసుక ఇవ్వాలంటు వైసిపి నాయకులు ఉద్యమం చేయడం సిగ్గు చేటు అని ఆయన ఎద్దేవ చేశారు. 74 సంవత్సరాలలో కూడా చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధికోసం కృషి చేస్తున్నారని అన్నారు. జిల్లాలో కోవూరు నియోజకవర్గాన్ని నెంబర్ వన్ చేశారని నాయకుల్ని ,కార్యకర్తలను ఆయన అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు గత నాలుగు నెలల నుండి మన ఎంతో దైర్యంగా ముం దుకు అడుగు వేస్తున్నామని అన్నారు. టిడిపి సభ్యత్వం పట్ల విశేష స్పందన లభిస్తుందని అన్నా రు. టిడిపినాయకులు ఎవ్వరికి భయపడరు, ప్రలోభాలకు లొంగరని ఆమె స్పష్టం చేశారు. కోవూరు నియోజకర్గంలో నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించారు. అలాగే సభ్యత్వ నమోదు కూడా చేయాలని కోరారు. వందరూపాయాలు సభ్యత్వ నమోదుతో 5 లక్షల వరకు భీమా వస్తుందని అన్నారు. అలాగే స్కిల్ దవలప్‌మెంట్ తో కూడా కార్యకర్తలకు ఉపాధీ కల్పిస్తుందని అన్నారు. నాగేశ్వరరావు అనే టిడిపి నాయకుడు బ్రైన్ స్టోక్‌తో బాగలేకుండా ఉంటే ఈవిషయన్ని చంద్రబాబునా యుడు దృష్టికి తీసుకొని వెళతే వెంటనే స్పందించిన ఆయన 8 లక్షల రూపాయాలు చెక్కును అందించారని అందుకు ఆమె సిఎంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కోవూరు నియోజకర్గంలో ప్రతి ముగ్గురుకి ఒక టిడిపి సభ్యత్వం ఉండాలని ఆమె కార్యకర్తలను కోరారు. ఈకార్యక్రమంలో భాగంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి, వేమిరెడ్డి అర్జున్‌రెడ్డి శాశ్వత సభ్యతం తీసుకున్నారు. ఈకార్యక్రమంలో మొట్టమొదట దివంగత నేత ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్‌నాయకులు చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, నగర చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, బుచ్చి మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, నాయకులు బత్తల హరికృష్ణా, సూరా శ్రీనివాసులురెడ్డి, వింజం రామానాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, పటాన్ నస్రీన్, కోవూరు మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, తాళ్ళ నరసింహస్వామి, కౌన్సిలర్ చీర్ల ప్రసాద్‌యాదవ్, కావలి వెంకటేశ్వర్లు, బొమ్మ సుబ్బారెడ్డి, మహిళా నాయకురాలు నళిని, వల్లూరు శ్రీనివాసులు, దశరద్, ఇందుకూరుపేట నాయకులు వీరేంద్రచౌదరి, గుబ్బా సురేష్, నెల్లూరు దయాకర్‌రెడ్డి, రాజేష్, దుగ్గిశెట్టి హరినాద్, మైనార్టీ నాయ కులు పఠాన్ మహబూబాషా, అక్తర్, షబ్బీర్, నాగశాలి రాజశేఖర్ పెద్దఎత్తున టిడిపినాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశానికి అధికారులు,ప్రజా ప్రతినిధులు డుమ్మా

### అగ్రహం వ్యక్తం చేసిన జెడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర



**వరికుంటపాడు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** మూడు నెలలుకు ఓ సారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికే మండల అధికారులే కాక, ప్రజా ప్రతినిధులు కూడా దుమ్మా కొట్టడం దారుణం మని వరికుంటపాడు జెడ్పిటిసి సభ్యుడు రావెళ్ల నాగేంద్ర అగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గవదకట్ల వెంకట లక్ష్మమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా జరిగింది. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధుల హాజరుకాకపోవడం తో అధికారులే ఎంపిటిసి సభ్యులను బతిమిలాడి, బుజ్జగించి, స్వయంగా వెళ్ళి తీసుకురావడంతో నామ మాత్రంగా 12.10 నిమిషాలకు సమావేశం ప్రారంభం అయ్యింది. ప్రజా ప్రతినిధులే అనుకుంటే అంతకు మించి మండల స్థాయి అధికారులు తాము ఏమి తక్కువ కాదంటూ సమావేశానికి మొఖం చాటేయడంతో జెడ్పిటిసి సభ్యుడు రావెళ్ల నాగేంద్ర అధికారుల తీరు పై అసహనం వ్యక్తం చేశారు. ప్రధాన శాఖలైన వైద్యం, విద్య, రెవిన్యూ, విద్యుత్ శాఖాధికారులు అస్సలు హాజరుకాగా మరికొన్ని శాఖల కు సంబంధించి కింది స్థాయి సిబ్బంది హాజరైయ్యారు. ముచ్చటగా ముగ్గురు ఎంపిటిసి సభ్యులు, ముగ్గురు సర్పంచ్ లతో తిరిగ్గా ప్రారంభం అయిన సమావేశం కాస్తా అరగంట వ్యవధిలోనే ముగిసింది. మండలంలో ఏటువంటి సమస్యలు లేనట్లు తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం జరగడం కొసమెరుపు... ఈ సమావేశంలో జెడ్పిటిసి సభ్యుడు రావెళ్ల నాగేంద్ర మాట్లాడుతూ అనేక పర్యాయాలు అధికారుల తీరు పై హెచ్చరించిన ,పట్టించుకోకపోవడం దారుణం అని అలాంటి అధికారులపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ కు సూచించారు. మండల అభివృద్ధిలో, ప్రజా సంక్షేమంలో ప్రధాన భూమిక పోషించే వైద్యం, విద్యా, రెవిన్యూ, విద్యుత్ శాఖాధికారులే సమావేశానికి రాకపోవడం వారి పనితీరును ఎండగట్టవచ్చన్నారు. గతంలో కూడా వైద్యశాఖాధి . కారులను హెచ్చరించిన వారు తీరు మార్చుకోక పోవడం దారణం అని అన్నారు. ఇప్పటికైన అధికా రులు తమ తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో ఎంపి డిఓ వేణుగోపాల్ రావు, పశు వైద్యాధికారి రాఘవేంద్రశర్మ, ఎఈ ఆర్‌డబ్ల్యుఎస్ బ్రహ్మయ్య, ఈఓఆర్డి ఖాదర్‌వలి, ఎపిఓ అజంఖాన్, పిఎం సుధాకర్, హెచ్‌వో జయశ్రీ, ఎంపిడిఓ కార్యాలయ సీనియర్, జూనియర్ సహాయకులు కొల్లు వెంకటాద్రి, రామకృష్ణారెడ్డి పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## ఉలవపాడు గ్రంధాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మీ



**ఉలవపాడు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** ఉలవపాడు శాఖా గ్రంధాలయాన్ని జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మీ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రంధాలయంలో ఉన్న రికార్డులను, పరిసరాలను పరిశీలించి అన్ని భాగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంధాలయానికి పరిపాలనా సంబంధమైన కొన్ని సూచనలు జారీ చేస్తూ మండల పరిధిలో గ్రంధాలయానికి రావాల్సిన సెస్ తప్పనిసరిగా వసూళ్ల చేయాలని, ధరావత్తు సభ్యులను ఎక్కువ మందిని చేర్చాలని, నోటీసు బోర్డు ఏర్పాటు చేసి గ్రంధాలయ పూర్తి సమాచారాన్ని అందులో ఉంచాలని, వచ్చే నెలలో జరగబోవు వారోత్సవాలకు పండుగ వాతావరణం కనిపించేలా అన్ని సిద్ధం చేసుకోవాలని తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధపాలకుడు డి.కోటేశ్వరరావు ఉన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి



**ఉలవపాడు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని విద్యుత్ చార్జీల భారాన్ని నియంత్రిస్తామని ఉమ్మడి మేనిఫెస్టోలో ప్రకటించిన కూటమి ప్రభుత్వం తాము అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడవక ముందే 6,872 కోట్ల రూపాయలు విద్యుత్ చార్జీలు, పెంచి ప్రజలపై భారాన్ని మోపిందని, తగ్గించాలని ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.మోహన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్.మోహన్ మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేస్ కాస్ట్ అడ్జస్ట్మెంట్ ట్రూ ఆఫ్ ఛార్జీలు పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరి కమీషన (ఏపీఈఆర్‌సీ) శుక్రవారం నాడు అనుమతించింది. ఇప్పటికే నిత్యవసర సరుకుల కూరగాయాల ధరలు పెరిగి ఇబ్బందులు పడుతున్న ప్రజలపై మూలికే నక్కపై తాటికాయపడిన విధంగా విద్యుత్ భారాలు మోపడం అమానుషమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడో 2022-23 ఆర్థిక సంవత్సరంలో వాడిన కరెంటుకు రెండు సంవత్సరాలు గడిచిన అనంతరం అదనంగా ఛార్జీలు వసూళ్ల చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం అత్యంత దుర్మార్గమని, ప్రపంచ బ్యాంక్ షరతుల్లో భాగంగానే విద్యుత్ ఛార్జీలు కూటమి ప్రభుత్వం పెంచిందని, 2022-23 ల వాడిన కరెంటు ఛార్జీలకు 2024 నవంబర్ నెల నుండి 2026 జనవరి నెల వరకు నెలకు యూనిట్‌కు 0.83 పైసలు అదనంగా చెల్లించాలని తాజా ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ ఛార్జీలు చెల్లించడం ప్రజలకు భారమని, ఉదాహరణకు నెల 30 యూనిట్ల కన్నా తక్కువ వాడేవారు, ఇప్పుడు యూనిట్‌కు 1.90 పైసలు చొప్పున చెల్లిస్తున్నారని, ఇక ముందు 2.73 చెల్లించాల్సి వస్తుందని పేర్కొన్నారు. గతంలో పోల్చుకుంటే ఇదే 44శాతం పెరుగుదల అన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాలు మోసి ప్రజల ఆగ్రహాన్ని చవిచూసిందని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పునర్ ఆలోచించి పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బ్రాందీ షాపు ఏర్పాటుపై మహిళల నిరసన



**బిట్రగుంట, అక్టోబరు26ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావు పేట పంచాయితీలోని ఇబ్రహీం పేట వద్ద శనివారం బ్రాంది షాపు ఏర్పాటుపైమహిళలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. గుడి,బడి వున్న ప్రాంతంలలో మద్యం షాపు ఏర్పాటు చేయడం తగదనిఅంతేకాకుండా రోడ్డు మార్గంలో ఈ షాపు ఏర్పాటు వల్ల ప్రమాదాలు జరుగుతాయిని ఆందోళన వ్యక్తం చేశారు.అనంతరం మహిళలు తహశిల్దార్ కార్యలయం ఎదుట నిరసన తెలిపి రెవెన్యూ అధికారులకు వినతి పత్రం సమర్పించారు.

## కోరం లేక వాయిదాపడ్డ మండల సమావేశం



**బిట్రగుంట, అక్టోబరు26ప్రభాతవార్త :** బోగోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం కోరం లేక వాయిదాపడింది. ఈ నెలలో 21వ తేదిన కూడా సర్వసభ్య సమావేశం జరగాల్సి వుండగా సభ్యులు ఎవ్వరూ హాజరు కాకపోవడంతో వాయిదా పడగా శనివారం యంపీపీ మేకల సుజాత మినహా యంపీటీసీలు ఎవ్వరూ హాజరు కాలేదు. దీంతో మరోమారు సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు యంపీడీఓ పి.సుబ్రమణ్యం తెలిపారు.

## ఆధార్ కేంద్రంలో దుప్పట్లు పంపిణీ



**బిట్రగుంట, అక్టోబరు26ప్రభాతవార్త :** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహింపబడుగున్న ఆధార్‌కేంద్రంలో శనివారం బిట్రగుంట రైల్వే ఇనిస్టిట్యూట్ కార్యదర్శి మల్లిఖార్జున జన్మదిన సందర్భంగా ఆధార్ కేంద్రంలోఅనాధలకు దుప్పట్లు స్వీట్లు పంపిణీ చేశారు. బి.యం.ఆర్ యువసేన ఆధ్యక్షుడు సమీవుల్లా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆధర్ కేంద్ర నిర్వహకులు సింహాద్రీ రావు, భవాని దంపతులు దాతనుఅభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ సూపరిడెంట్ ఎస్.ఎస్.మీనా,స్టేషన్ మాస్టర్ మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమ్మితం లేని వ్యక్తిని ఆధరించిన ఆధర్ నిర్వహకులు



**బిట్రగుంట, అక్టోబరు26ప్రభాతవార్త :** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న ఆధర్ కేంద్రంలో శనివారం సుమారు 45సంవత్సరాలు వయస్సు కలిగిన వంటి మీద బట్టలు లేకుండా తిరుగుతన్న వ్యక్తిని ఆధార్ కేంద్రం నిర్వహకులు సింహాద్రీ రావు, భవాని దంపతులు చేరదీశారు. బాష తెలియక,మతిస్థిమిత్తం లేక పోవడంతో అతినకి మెరుగైన వైద్యం అందించి, ఆశ్రయం కల్పించి, ఆరోగ్యవంతునిగా తయారు చేసి సంబందింత కుటుంబ సభ్యులకు అప్పచెప్పుతామని వారు తెలియజేశారు.

## బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి



**కోట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** దీపావళిని పురస్కరించుకొని బాణాసంచా విక్రయించే దుకాణదారులు, తయారీ కేంద్రం వారు, నిల్వ చేసే గోదాములకు అనుమతులు తప్పనిసరి అని వాకాడు సిఐ హుస్సేన్‌బాషా అన్నారు. ఆయన శనివారం 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. నివాస ప్రాంతాలకు నిర్దిష్ట దూరంలో బాణాసంచా దుకాణాలు ఉండాలన్నారు. అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా తగిన భద్రత ప్రమాణాలు పాటించాలన్నారు. మండే స్వభావం కలిగిన పెట్రోలు, అగ్గిపెట్టెలు, ఇతర వస్తువులను అనుమతించ రాదన్నారు. దుకాణాల సమీపంలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన నివారణ చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అధికారులు నిర్దేశించిన ప్రాంతాల్లో బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ధ్వని కాలుష్యం నివారించాలన్నారు. బహిరంగంగా బాణాసంచా విక్రయాలు చేస్తే కేసు నమోదు చేస్తామన్నారు. దీపావళి పండుగను వాకాడు సర్కిల్ పరిధిలోని ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## కోనలో వైభవంగా శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం



**పెంచలకోన(రాపూరు), అక్టోబరు26ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి కళ్యాణోత్సవం శనివారం పెంచలకోనలోని స్వామి వారి ఆస్థానమండపంలో వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవారుజామున స్వామి వారి మూలమూర్తికి అభిషేకం, పూలాంగి సేవ,గోపూజ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారిని ఉభయదేవేరులతో కలసి శోబాయమానంగా ఆలంకరింప చేసిన తదుపరి వేదపండితులు వేదమంత్రోచ్ఛరణల మద్య స్వామి అమ్మవార్ల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రంస్వామి ,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి ఉత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని,స్వామి,అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని తిలకించారు. పెద్ద ఎత్తున వచ్చిన సహయకుడు పాలవల్లి లక్ష్మీనారాయణలు,పర్యవేక్షించగా,స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ మాజీపాలకమండలి సభ్యుడు పీర్ల సోమయ్య యాదవ్ తదితరులున్నారు.

## ఎద్దుపొడిచి బాలుడు దుర్మరణం

**సీతారామపురం అక్టోబర్ 27 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సీతారామపురంలోని కురవవీధిలో ఎద్దు పొడిచి 8 సంవత్సరాల బాలుడు మృతి చెందాడు.స్థానికుల సమాచారం మేరకు బాలుడు తండ్రి నారాయణ అని తెలిసింది. పొలం నుండి ఎద్దులను తీసుకొని రమ్మని చెప్పగా పిల్లలు ఎద్దును తీసుకొని వస్తున్న క్రమంలో స్థానిక బస్టాండ్‌లో ఎద్దులు బాలుడ్ని కుమ్మడంతో బాలుడ్ని స్థానిక ప్రాధమిక వైద్యశాలకు తరలించగా బాలుడు మృతి చెందినట్లు వైద్యునిర్ధారించారని స్థానికలు తెలిపారు.

## బ్రహ్మదేవంలో రెవెన్యూ గ్రామ సభ



**ముత్తుకూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** ముత్తుకూరు మండలంలోని బ్రహ్మదేవం పంచాయితీలో రైతులు పలు సమస్యల పైన అర్జీలను అందజేసారు. శనివారం బ్రహ్మదేవంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసుల అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. అర్జీ దారుల వద్ద అర్జీలు సేకరించి సమస్యలు పరిష్కరిస్తామని ఆయన అన్నారు. బ్రహ్మదేవం పంచాయితీలో సర్వే నెంబర్ 651లో ఎకరా 70 సెంట్లు భూమిని కొట్టెంపాడు గ్రామస్థురాలైన మోపూరు సౌందర్య పేరుతో పాత రికార్డులో నమోదై వుందని ఇప్పుడు చూస్తే ఆ భూమి వేరేవారి పేరుతో నమోదైయిందని వెంటనే పరిశీలించి న్యాయం చేయాలని మోపూరు అజిత్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం డిటి మాట్లాడుతూ ప్రజల నుంచి అర్జీలను సేకరిస్తున్నామని అన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓలు నారాయణ, నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కారును చోరి చేశాడు.... వేగంగా వెళుతున్న ట్రాక్టరును ఢీకొట్టాడు



**చేజర్ల అక్టోబర్ 27 ప్రభాతవార్త :** మద్యం మత్తులో ఉన్న ఒ వ్యక్తి కారును చోరి చేసి వేగంగా వెళుతు ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ని ఢీకున్న సంఘటన చేజర్ల మండలంలోని చిత్తలూరు గ్రామ సమీపంలో శనివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మారుతి ఆల్టో కారులో చేజర్లకు పనిమీద వచ్చిన గొల్లపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి కారు తాళాలు కారుకే ఉంచి కారు దిగాడు. దీన్ని గమనించి మద్యం మత్తులో ఉన్న శ్రీకాంత్ అనే వ్యక్తి కారును చోరి చేసి పారిపోతుండగా కారు యజమాని వెంటపడ్డాడు. దీంతో దొంగ కారును వేగంగా నడుపుతు ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ని ఢీకొట్టాడు. ఈ సంఘటనలో శ్రీకాంత్‌కి స్వల్పగాయాలు అయ్యాయి. కారు బాగా డేమేజి అయింది. ఈవిషయం పోలీసులకు ఎటువంటి సమాచారం అందలేదని తెలిసింది.

## ఒట్టూరు మోడల్ స్కూల్ బస్సును పునరుద్ధరించాలి ఆర్టీసి డిఎంకు వినతి పత్రం అందచేసిన తల్లిదండ్రులు

**కావలి, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం ఒట్టూరు మోడల్ స్కూల్‌కు వెంటనే ఆర్టీసి బస్సును పునరుద్ధరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. శనివారం కావలి ఆర్టీసి డిఎంకు వినతిపత్రం అందచేశారు. కావలి ఆర్టీసి ట్రాఫిక్ కంట్రోల్ అధికారి రామకృష్ణను కలిసి సమస్యపై విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించారు. రోడ్డునిర్మాణం పూర్తయ్యేవరకు ఒట్టూరుకు మరో రూట్‌నుండి బస్సును నడపాలన్నారు. గత పదిహేనురోజులుగా ఒట్టూరు మోడల్ స్కూల్‌కు బస్సులేకపోవడంతో విద్యార్థులు ఆటోల్లో వెళుతున్నారన్నారు. విద్యార్థులకు ఆటో చార్జీలు భారంగా మారాయన్నారు. సంవత్సరం బస్సుపాస్‌లు ఉన్నాకూడా బస్సులు లేకపోవడంవల్ల ఆటోలకు చార్జీలు చెల్లించి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. దాదాపు నూటయాభై రూపాయలు ఒకరోజుకు ఇద్దరు విద్యార్థులకు ఖర్చు అవుతుందన్నారు. ఈ ఒట్టూరు మోడల్‌స్కూల్‌లో చదివే విద్యార్థులందరూ దాదాపు పేద విద్యార్థులేనన్నారు. అందుచేత ఈ చార్జీలు పెనుభారంగా మారాయన్నారు. ఒక వారం రోజులకే వెయ్యి రూపాయలు దాటుతున్నపరిస్థితి ఉందన్నారు. అంతేకాక ఆటోల్లో కిక్కిరిసి వెళ్లాల్సివస్తుందన్నారు. సాయంత్రానికి విద్యార్థులు దుమ్ముకొట్టుకుపోయి వస్తున్నారన్నారు. ఆటో ప్రయాణం విద్యార్థులకు అంత సురక్షితం కాదన్నారు. ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం పూర్తయ్యేవరకు ఒట్టూరు మోడల్‌స్కూల్‌కు మరోక రూటునుండి బస్సును నడిపి విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్టీసి అధికారులను కోరారు. ఆర్టీసి అధికారులను కలిసిన వారిలో కరువది భాస్కర్, యస్‌కె ఖాదర్‌బాష, సిహెచ్ ప్రవీణ్, టి.రవి, వి.నరసింహారావు, యస్‌కె.నాయబ్, యన్.చంద్ర, యస్‌కె.ఇజహార్, జంపాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసంకు కావలి డిపోనుండి ప్రత్యేక బస్సులు కావలి ఆర్టీసి డిఎం శ్రీనివాసులు



**కావలి, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** కార్తీకమాసం సందర్భంగా కావలి ఆర్టీసిడిపో నుండి వివిధ శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్ సర్వీసులను నడుపుతున్నట్లు కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ప్రయాణీకులు, భక్తులు కోరిన విధంగా శ్రీశైలం, అరుణాచలం, పంచారామక్షేత్రాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, సామర్లకోట, ద్రాక్షారామంలకు ప్రత్యేక బస్సులు నడుపుతామని తెలిపారు. ఈ బస్సులకు రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉందన్నారు. ప్రజలు, భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సురక్షితంగా, సౌకర్యవంతంగా కార్తీకమాసంలో శైవక్షేత్రాలు సందర్శించుకోవాలని ఆయన కోరారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చలు జరిపిన మాలేపాటి సోదరులు



**కావలి, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో శనివారం మాలేపాటి సోదరులు కలిసి చర్చలు జరిపారు. మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం అట్టహాసంగా ప్రారంభమైన టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాదక్షులు, కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు, మాజీ ఇరిగేషన్‌బోర్డు డైరక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాలేపాటి సోదరులతో సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ సభ్యత్వాలను అత్యధిక సంఖ్యలో చేర్పించాలని ముఖ్యమంత్రి కోరినట్లు మాలేపాటి తెలిపారు. టిడిపి జీవితకాల సభ్యత్వానికి మాలేపాటి రవీంద్రనాయుడు లక్షరూపాయలు చెల్లించి సిఎం ప్రశంశలు అందుకున్నారు.

## ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పేందుకు ఓపెన్ హౌస్ జిల్లా కేంద్రంలో ఘనంగా ఓపెన్, హౌస్ కార్యక్రమం

**వందల సంఖ్యలో హాజరైన విద్యార్థులు**
**జిల్లా ఎస్పి జి. కృష్ణకాంత్**



**నెల్లూరు క్రైం, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం స్థానిక పోలీస్ కవాతు మైదానంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీక్షించేందుకు దాదాపు 800 మంది స్కూల్ విద్యార్థులు రావడం విశేషం. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి జిల్లా ఎస్పి జి. కృష్ణకాంత్ మాట్లాడుతూ ఓపెన్ హౌస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశనయం పోలీసులకి, ప్రజలకు మధ్య సత్సంబంధాలు నెలకొల్పడమేనని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను వివరించి, అందురూ మంచి ప్రవర్తనతో జీవించాలని, మంచి లక్ష్యంతో ఉన్నత స్థాయికు ఎదిగి, ప్రజలకు సేవలందించాలని కోరారు. వారోత్సవ కార్యక్రమాలు పిల్లలకి ఎంతగానో ఉపయోగపడి, భవిష్యత్తులో వారు కూడా ఎంతో మంచి పౌరులుగా తీర్చిదిద్దబడి, ప్రజాసేవతో ముందుండి నడవడానికి ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. **– ఆసక్తితో పాటు అలరించిన కార్యక్రమాలు..** ఓపెన్ హౌస్ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు, చిన్నారులతో సరదాగా ముచ్చటించి ఆయుధాలు, పరికరాల పనితీరు, పోలీసు శాఖకు సంబంధించిన పలు విషయాలపై స్వయంగా ఎస్పీ వివరించారు. స్నిఫర్ డాగ్ స్విటీ, ట్రాకర్ డాగ్ రాక్సీ చేసిన స్క్వాడ్ విన్యాసాలు, గౌరవ వందనం ఆసక్తితో పాటు అలరించాయి. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పోలీసుశాఖ ఉపయోగించే ఆయుధాలు, బాంబ్ డిస్పోజల్ టీం పరికరాలు, డ్రోన్లు, డాగ్ స్క్వాడ్ బృందాల పనితీరు, ట్రాఫిక్ విభాగం, కమ్యూనికేషన్ ఎక్యుపిమెంట్ వాడే విధానం, విపత్తుల సమయాలలో పోలీసు కమ్యూనికేషన్ పని చేసే తీరుని విపులంగా ఎస్పి వివరించారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్ ప్రూఫ్ వెహికల్, కమ్యూనికేషన్ వాహనం, 207 వజ్రవాహనం, మెటల్ డిటెక్టర్, డ్రాగన్ లైట్, రాకర్, బాంబు డిస్పోజల్ పరికరాలు, ఫింగర్ ప్రింట్, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్స్, ట్రాఫిక్ విభాగం, నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందాలు, సెల్ జామర్ వాహనాల గురించి, పనిచేయు విధానం గురించి తెలుసుకునేందుకు విద్యార్థిని విద్యార్థులు ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్) సిహెచ్ సౌజన్య, అడిషనల్ ఎస్పి (ఎఆర్) జి. మునిరాజు, ఎస్బి, టౌన్ రూరల్, కావలి, ఆత్మకూరు, కందుకూరు, డిటిసి, ఏఆర్ డిఎస్పిలు, లీగల్ అడ్వజర్, ఇతర పోలీసు అధికారులు, ఆర్మర్, డాగ్, బీడి టీమ్, ఎంటీ, కమ్యూనికేషన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాను టిబి రహిత జిల్లాగా చేయండి



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాను టిబి రహిత జిల్లాగా చేయడానికి వైద్య ఆరోగ్య సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా స్థాయి టిబి పోరం సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశంలో 2025 నాటికి టిబి నివారించడంతో పాటు ఒక్క మరణం జరగకూడదనే విజన్‌తో ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. టిబి వ్యాధి గురించి ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ప్రజలు రెండు వారాలు మించి జ్వరము, దగ్గు ఉన్నవారు తప్పనిసరిగా కళ్లి పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఆశా వర్కర్లు, గ్రామీణ ప్రాంతాలలో ఎఎన్‌ఎంలు కళ్ళే శాంపిల్స్ తీసేటప్పుడు జాగ్రత్తగా నాణ్యమైన శాంపిల్స్ తీయాలన్నారు. జిల్లాలోని పరిశ్రమలు వుండే ప్రాంతాలలో, వసతి గృహాలు, పాఠశాలలో ఉండే వారికి టిబి పరీక్షలపై దృష్టి పెట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ముందుగా జిల్లా క్షయ నివారణా అధికారి ఖాదర్ వలీ జిల్లాలో క్షయ వ్యాధి నివారణకు తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో 64 శాతం బిసిబి టీకాలు వేసి మన జిల్లా ముందంజలో ఉన్నామన్నారు. క్షయ లక్షణాలు వున్న వారికి, పరీక్షలు నిర్వహించి వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రతి టిబి పేషెంట్‌కు ట్రీట్మెంట్ కాలంలో నెల రూ. 500 అందజేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అశోక్ మాట్లాడుతూ పాఠశాలల్లో కళాశాలలో విద్యార్థులకు టీబి కళ్ళే పరీక్షలు చేయించాలని ఆయన సూచించారు.

## కన్సల్టేటివ్ కమిటీ ఫర్ ఎక్స్‌టర్నల్ ఎఫైర్స్ సభ్యుడిగా ఎంపి వేమిరెడ్డి



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరో అరుదైన ఘనతను సాధించారు. ఇప్పటికే పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ, ఫైనాన్స్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన ఆయన మరో కేంద్ర కమిటీలో స్థానం సంపాదించారు. కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రమణ్యం జై శంకర్ చైర్మన్‌గా ఏర్పాటైన కన్సల్టేటివ్ కమిటీ ఫర్ ఎక్స్‌టర్నల్ ఎఫైర్స్ సభ్యుడిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కమిటీలో లోక్ సభ నుంచి 10 మంది ఎంపిలు, రాజ్యసభ నుంచి 10 మంది ఎంపిలు ఎన్నికవగా తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాత్రమే స్థానం సంపాదించారు. ఈ కమిటీ విదేశాంగ విధానాలు, కార్యక్రమాలు, పథకాలపై చర్చిస్తుంది. విదేశీ వ్యవహారాలు బలోపేతంలో తన వంతు పాత్ర పోషిస్తుంది. తనపై నమ్మకంతో ఇంత పెద్ద భాధ్యతను అప్పగించిన కేంద్ర ప్రభుత్వానికి ఎంపి వేమిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై చూపిన నమ్మకాన్ని తాను ఎప్పటికీ నిలబెట్టుకుంటానని, ఇప్పుడు తమకు అప్పగించిన కొత్త బాధ్యతలను నెరవేర్చడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## వైసిపి అరాచక విధ్వంసపాలనకు చరమగీతం పాడింది టిడిపి కార్యకర్తలే

**కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి**

**కావలి, అక్టోబర్ 26 ప్రభాతవార్త** వైసిపి అరాచక విధ్వంస పాలనకు చరమగీతం పాడింది టిడిపి కార్యకర్తలేనని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కార్యకర్తలను కొనియాడారు. శనివారం కావలి ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచంద్రయాదవ్ విచ్చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ రోజు లాంఛనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యకర్తలకు కొదవలేనిపార్టీ తెలుగుదేశంపార్టీనన్నారు. నిరంతరం ప్రజాసేవకు నిమగ్నమైనపార్టీ తెలుగుదేశంపార్టీ అన్నారు. కార్యకర్తలు చొరవ, శ్రద్ధ, వారికష్టం, వారి కఠోరశ్రమతో రాష్ట్రంలో రాక్షసపాలనపోయి చంద్రబాబు ప్రభుత్వం రావడం జరిగిందన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటూ ఎల్లప్పుడూ వారిని కాపాడుకుంటానని ఎమ్మెల్యే దగుమాటి హామీఇచ్చారు. కార్యకర్తల సంక్షేమం కోసం జనవరి నుండి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు అనుకోని ప్రమాదం సంభవించినపుడు అయిదు లక్షల ప్రమాద బీమా లభిస్తుందన్నారు. మట్టి ఖర్చుల కింద పదివేల రూపాయలు అందచేయబడుతుందన్నారు. టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం కార్యకర్తలకు ఒక వరంలాంటిదన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు సభ్యత్వం లభించేలా నాయకులు చూడాలని ఆయన కోరారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళతామన్నారు. కావలి నియోజకవర్గంలో లక్షకు పైచిలుకు సభ్యత్వాలు చేసి అగ్రగామిగా నిలుద్దామని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే దగుమాటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచంద్రయాదవ్, పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి నేతలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, రాజ్‌కుమార్ చౌదరి, పోతుగంటి అలేఖ్య, పోట్లూరి శ్రీనివాసులు, మొగిలి కల్లయ్య, తటవర్తి వాసు, తిరివీధి ప్రసాద్, ఆవుల రామకృష్ణ, తదితర నేతలు భారీస్థాయిలో తరలివచ్చి పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ గురించి తెలుసుకోవాలి




**విడవలూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** స్థానిక పోలీస్ స్టేషన్‌లో జడ్పిహెచ్ హై స్కూల్ విద్యార్థులకు అవగా హన కార్యక్రమం నిర్వహిం చారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ఎస్ఐ నరేష్ సారథ్య ంలో పోలీస్ స్టేషన్ గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సెట్ కాన్ఫరెన్స్, దేశ చిత్రపటం, సమాచారం అందించే గది, సిసి కెమెరాలు పలు అంశాలపై వివరించి తెలియజేశారు. ప్రతి విద్యార్థి మంచి చదువులు చదివి ఉన్నత స్థాయిలకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సునీల్, కరిముల్లా, కానిస్టేబుల్స్ భాష, నాగమణి, పెంచలయ్య, మస్తానయ్య, తామషా తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి గుడిలో చోరీ



**విడవలూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** మండల కేంద్రం పోలేరమ్మ గుడిలో అమ్మవారి ఆభరణాలు చోరికి గురైన సంఘటన వడ్డీ పాలెం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాలు ఇలా ఉన్నాయి. రోజు లాగానే గుడి తాళాలు శనివారం ఉదయం తీసి చూసేసరికి దొంగతనం జరిగినట్లు గుర్తించారు. ఈ చోరీలో అమ్మవారి మంగళసూత్రం దొంగిలించినట్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

## భూ సమస్య పరిష్కరిస్తాం తహాశీల్దార్ స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 26, ప్రభాతవార్త :** మండలం కొత్త వంగల్లు గ్రామ పంచాయితీలో రీ సర్వే గ్రామ సభ కార్యక్రమం తహాశీల్దార్ స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభలో భూ సమస్యలపై రైతులు అర్జీలు అందజేసి వారి బాధను వెళ్లబుచ్చుకున్నారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ వచ్చిన అర్జీలు రైతు భూమి విస్తీర్ణం తక్కువ, సర్వేలో అవకతవకలు, రికార్డులో పేర్లు మార్పులు జరిగినవి వాటిని 15 రోజుల్లో వీలైనంతవరకు పరిష్కరిస్తాం మరికొన్ని పై అధికారులకు తెలపడం జరుగుతుంది. అనంతరం విస్తీర్ణం తగ్గిన, పేరు మార్పులు పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిటి అరుణ్ కుమార్, మండల సర్వేయర్ శ్రీలత, ఆర్ఐ సునీల్, వీర్వో ప్రసాద్, గ్రామ సర్వే ముక్తార్, టిడిపి నాయకులు చెక్కు మదన్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘమిత్ర ఏపిఎంకు సన్మానం

**విడవలూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** మండల కేంద్రం సంఘమిత్ర కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీలపై ఆత్మకూరు బదిలీ అయిన హరికి మండల సంఘమిత్ర సంఘాల సభ్యులు అందరూ కలిసి శాలువాలు కప్పి ఘన సన్మానం చేశారు. మండలంలో ప్రజలందరికీ ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను తెలియపరుస్తూ ప్రతి కుటుంబం లబ్ది పొందే విధంగా సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకమ్మ, మండల అధ్యక్షురాలు మహాలక్ష్మి, సిసిలు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## శని చక్రవర్తికి ప్రత్యేక పూజలు

**విడవలూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** మండలం ముదివర్తి గ్రామ పెన్నా నది ఆవరణంలో వెలసియున్న శని చక్రవర్తికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఉదయం అభిషేకం, తైలాభిషేకం, గోపూజ, కాలభైరవకి విశేష పూజలు, హోమాలు వివిధ రకాల పండ్లు, పూలతో అర్చకులుచే పూజలు అతి వైభవంగా జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు సహకరించాలి



**పడుగుపాడ(కోవూరు,) అక్టోబర్ 26 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచా యతీ పరిధిలోని వైకేఆర్అ ండ్‌కే డిగ్రీ కళాశాల ప్రాంగ ణంలో డ్వా మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తు న్న హైడెన్సిటీ ఫారంను డ్వామా ఏపీడీ మృదుల శనివా రం నిశిత పరిశీ లన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ పర్యావరణ పరిరక్షణకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని విరివిగా చేపడుతున్నామన్నారు. అదేవిధంగా ఈ పథకం ద్వారా కోవూరు డ్వామా సబ్‌డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో 250 మినీ గోకులాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా ఈ సబ్ డివిజన్‌కు 1000 ఇంకుడు గుంతలు మంజూరు కావడం జరిగిందని, ఈ ప్రక్రియను సోమవారం నుంచి ఆయా గ్రామాల్లో ప్రారంభించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆమె ఏపీవో సుబ్బారావుకు పలు సూచనలు చేశారు.

## ఆదివారం విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు పనిచేస్తాయి



**కోవూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** కోవూరు ట్రాన్స్‌కో సబ్ డివిజన్ పరిధిలోని అన్ని విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు ఆదివారం సైతం పనిచేస్తాయని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె. రమేష్ చౌదరి పేర్కొన్నారు. కోవూరులోని ట్రాన్స్‌కో కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ట్రాన్స్‌కో విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకుని అపరాధ రుసుము పడకుండా బిల్లులు చెల్లించుకోవచ్చని ఈ సందరర్భంగా ఆయన తెలిపారు. ఆదివారం సైతం నిర్వహిస్తున్న ఈ బిల్లుల కేంద్రాలను విద్యుత్ వినియోగదారులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు.

## 28న ఉచిత వినికిడి యంత్రాల నమోదు కార్యక్రమం

**నెల్లూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త-వైద్యం :** ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర ఆరోగ్య కుటుంబ, సంక్షేమ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ఈనెల 28న సోమవారం స్తానిక దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వపెద్దాసుపత్రి ఆవరణంలోని జిల్లా బాల భవిత కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, దీన దయాల్ శరవణ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 18 సంవత్సరాల లోపు పిల్లలకి ఉచిత వినికిడి యంత్రాలు అమర్చే నమోదు కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు వినికిడి పరీక్షల్లో గుర్తించిన వినికిడి లోపం ఉన్న పిల్లలకు ఈ ఏడాది డిసెంబర్ లోపు వినికిడి యంత్రాలు ఉచితంగా అమర్చబడునని డాక్టర్ మల్లి పెంచలయ్య వెల్లడించారు. జిల్లాలో వినికిడి లోపంతో బాధపడుతున్న పిల్లల తల్లిదండ్రులు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. సంబంధిత వివరాల కొరకు జిల్లా బాల భవిత కేంద్రం మేనేజర్ పఠాన్ జమీర్‌ని ఈ ఫోన్ నెంబరు 9381468458లో సంప్రదించవచ్చని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## టిడిపి సభ్యత్వంను నమోదు చేసుకొండి



**వరికుంటపాడు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకొని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుగా మారాలని మండల పార్టీ కన్వీనర్ చంద్రా మధుసూధన్ రావు అన్నారు. శనివారం మండల పార్టీ కార్యాలయం లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యాక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ చంద్రా మధుసూధన్‌రావు మాట్లాడుతూ టిడిపి లో లక్ష రూపాయలు కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం ఇస్తారనీ, వంద రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల రూపాయల ప్రమాద బీమా కల్పించడం జరుగుతుందన్నారు. ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో వరికుంటపాడు మండలంలో అత్యధిక సంఖ్యలో సభ్యత్వం నమోదు చేసి, ఉదయగిరి నియోజకవర్గంలో ప్రధమ స్థానం సాధించేలా ప్రతి కార్యకర్త సభత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో జెడ్పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర, మండల ప్రధానకార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షుడు ముజ్జే లక్ష్మీనారాయణ, నేతలు పోకా మహేష్, పొద మాధవ్‌రావు, గుర్రం గోపి, గొడుగులూరి రామకృష్ణ, అంద్రా శివరామిరెడ్డి, మాధవ్, వెంగళరావు, ఆరికొండ వెంకటరత్నం, పీరయ్య, బొజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు దృష్టి సారించాలి



**కోవూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** సమాజంలో వస్తున్న నూతన సాంకేతిక పద్దతులపై ప్రాథమిక దశ నుంచే విద్యార్థులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని టెక్కీ బ్యాట్ శిక్షకులు టి. కార్తీక్ తెలియజేశారు. కోవూరులోని పచ్చిపాల రామనా థమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో శనివారం టెక్కీ బ్యాట్ సాంకేతిక సహకారంతో విద్యార్థినులకు సాంకేతికతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సాంకేతిక రంగంలో ఆర్టిఫిషియల్ టెక్నాలజీ, రోబోటిక్స్ సైబర్ సెక్యూరిటీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి నూతన ప్రయోగాలు వచ్చాయన్నారు. వీటిపై కూడా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం డ్రోన్ల వినియోగం కూడా అన్ని రంగాల్లో విస్తరించిందని , ప్రభుత్వం కూడా డ్రోన్ల వినియోగంపై దృష్టి సారించిందని, దీని పట్ల కూడా విద్యార్థులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు భారతి, విద్యార్థులు ఉన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన చేసుకోవాలి



**పాటూరు(కోవూరు,) అక్టోబర్ 26 ప్రభాతవార్త :** వసతి గృహంలో విద్యన భ్యసించే విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన చేసుకోవాలని ఇనమడుగు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్ అన్నారు. కోవూరు మండలం పాటూరు పాటూరులోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో శనివారం విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరాసరాల పరిశుభ్రత ఈ సీజన్‌లో వచ్చే వ్యాధుల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో విద్యార్థులకు మంచినీటిని కాచి తాగించాలని సంక్షేమాధికారికి సూచిం చారు. అదేవిధంగా వసతి గృహ పరిసరా లను పరిశుభ్రంగా ఉంచేకునేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారి నాగరాజు, సూపర్‌వైజర్ ఇలియాజ్, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## ఆగిన ఆక్రమణల తొలగింపు



**ఇనమడుగు(కోవూరు,) అక్టోబర్ 26 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ హరేరామ ఆశ్రమ సమీపంలో ఆర్అండ్‌బీ స్థలంలో గత 50 సంవత్సరాలుగా ఓ వ్యక్తి నివాసం ఉంటున్నాడని, వెంటనే ఆ స్థలాన్ని ఖాళీ చేయించాలని ఓ రైతు స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం ఆక్రమణలు తొలగించేందుకు ఆర్అండ్‌బీ , రెవెన్యూ , పంచాయతీ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు చేరుకుని ఇనమడుగు గ్రామంలో కూడా ఆర్అండ్‌బీ స్థలాలు ఎంతోమంది ఆక్రమించుకుని ఉన్నారని, ముందుకు వాటిని కూడా తొలగించాలని గ్రామస్తులు అధికారులతో వాదోపవాదాలు వేసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్తులకు ఎంత నచ్చజెప్పినా వారు వినే పరిస్థితిలో లేనప్పుడు తొలగింపు కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నారు. ఈ తొలగింపు కార్యక్రమంలో ఆర్అండ్ బీ ఏఈ చంద్ర, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఆర్ఐ రాకేష్, తదితరులు ఉన్నారు.

## షాధీ మంజీల్ ఛైర్మన్ పదవి ఇవ్వకుంటే ఆత్మహత్యే శరణ్యం



**రాపూరు, అక్టోబరు26ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో వుంటూ పార్టీ జెండా పట్టుకొని మోసి పార్టీ కోసం కష్టపడిన తనకు షాధీ మంజీల్ ఛైర్మన్ పదవి ఇవ్వకుంటే తనకు ఆత్మహత్యే శరణ్యమని రాపూరు పట్టణానికి చెందిన మైనారిటీ నాయకుడు ఎస్‌కె. ఖుర్షీద్ తెలిపారు. శనివారం రాపూరు మండల ప్రజాపరిషత్ కార్యలయం ఆవరణలో ఆయన మాట్లాడుతూ టిడిపి పార్టీ ఆవిర్భావం నుండి తాను పార్టీలో పనిచేస్తున్నట్లు తెలిపారు. రాపూరు పంచాయితీలోని 4వ వార్డు, 5వ వార్డులలో పార్టీ పటిష్టత కోసం తాను ఎంతో కష్టపడి, పార్టీ కోసం అప్పులు కూడా చేసి పార్టీని బలోపేతం చేయడం జరిగిందన్నారు. పార్టీ గెలిచిన తరువాత తనకు న్యాయం చేస్తారు అన్న ఉద్దేశంతో పాటు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును చూడలన్న కోరికతో తాను అప్పులుపాలైనా ఏ నాయకుని వద్ద చేయి చాచలేదన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత షాధీ మంజీల్ ఛైర్మన్‌గా తనకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణను కోరడం జరిగిందన్నారు. అయన అందుకు అంగీకారం తెలిపారన్నారు. అయితే మండలంలోని స్థానిక నాయకులు ఎమ్మెల్యే మాటను కాదని షాధీ మంజిల్ ఛైర్మన్‌గా వేరోకరిని నియమించాలని ప్రయత్నిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం శ్రమించి, అప్పులు పాలైన తనకు షాధీ మంజీల్ ఛైర్మన్ పదవి ఇవ్వకపోతే తాను ఆత్యహత్య చేసుకునేందుకు కూడా వెనుకాడనని ఆయన తెలిపారు. మేరకుతన నిర్ణయాన్ని ఇప్పటికే మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి తెలిపినట్లు ఆయన తెలిపారు.

## యంపిడిఓ నూతన భవనానికి ప్రతిపాదనలు;యంపిపి



**కలిగిరి, అక్టోబర్26, ప్రభాతవార్త;** కలిగిరి యంపిడిఓ నూతన భవనానికి ప్రతిపాదనలు పంపినట్లు కలిగిరి మండల అధ్యక్షురాలు మెట్టుకూరి శిరీషారెడ్డి తెలిపారు. శనివారం కలిగిరి మండల సర్వసబ్యసమావేశం జరిగింది. యంపిడిఓ ప్రత్యూష అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో యంపిపి ముఖ్యఅతిదిగా హాజరైనారు. ఈసందర్బంగా మండలంలో జరుగుతున్న పనులపై యంపిడిఓ రివ్యూచేశారు. ముక్యంగాౕంవిన్యూయ న్ఆర్‌జియస్, గృహనిర్మాణం, పంచాయితీరాజ్, మహిళా శిశుసంక్షేమం, తదితర అంశాలపై రివ్యూ నిర్వహించారు. ముందుగాజాతీయ ఉపాదిపథకంపై సంభందిత అధికారులు మాట్లాడుతూ పంచాయితీ తీర్మానాల ప్రకారం జనవరిలోపల సిసిరోడ్లు పూర్తిచేయవలసి ఉందన్నారు. గృహనిర్మాణశాఖపై సంభందిత అధికారులు మాట్లాడుతూ ఇప్పుడు కాలనీలకు పేర్లు నమోదు చేసుకున్న వారు మార్చి 26నాటికి పూర్తి చేయకపోతేఇక వారిపేరున కాలనీలు రావన్నారు. అందువలన కాలనీలుపేర్లు నమోదైనవారు వెంటనే కాలనీలు నిర్మించుకోవాలన్నారు. కాలనీలుకట్టుకొనేవారుఅవసరమైతే పొదుపునుండికానీ, బ్యాకులనుండికానీ రుణాలు మంజూరు చేస్తారన్నారు. కలిగిరి వైద్యాధికారి మాట్లాడుతూ మండలంలో కుక్కకాటువల్ల 556 మందికి ర్యాబిస్ ఇంజక్షన్లు ఇవ్వడం జరిగిందాన్నారు. దీనిపై యంపిడిఓ ఆందోళన వ్యక్తం చేస్తూ ఇది పునరావృతం కాకుండా చూడాల్సిన భాద్యతఅందరిపై ఉందన్నారు. దీనికిపశువైద్యాధికారి మాట్లాడుతూ కుక్కల నిర్మూలనకు, కుక్కలకు కుటుంబనియంత్రణ ఆపరేషనుచేస్తారన్నారు. ఈనికి ఆయాపంచాయితీవారు సహకరించాల్సి ఉంటుందన్నారు. కుక్కలకు జిల్లా సంభందదిత కార్యాలయంలో నియంత్రణ ఆపరేషన్లు చేయిస్తే కుక్కలసంఖ్య గణనీయంగా తగ్గించవచ్చన్నారు. అనంతరం సబ్యులు మాట్లాడుతూ కావలినుండి సాయంత్రం 7గంటలు దాటితే కలిగిరి రూట్‌కుబస్‌లేదన్నారు. దీనివలన ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారనారు. మండలాద్యక్షురాలు మెట్టుకూరు శిరీషారెడ్డి మాట్లాడుతూ కలిగిరి యంపిడిఓ భవనం శిదిలావస్తకు చేరిందన్నారు. దీని స్థానంలో కొత్తభవనానికి మండల తీర్మానాలద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఈవిషయమై యంఎల్ఏసానుకూలంగా స్పందించారని అనుమతులు రాగానే పాతభవనం కూల్చివేత, నూతన భవనం మొదలౌతుందన్నారు. అప్పటివరకూ యంపిడిఓ కార్యాలయం కలిగిరి సచివాలయం2లో నిర్వహించడం జరుగుతుందని యంపిడిఓ తెలిపారు.

## అధికారి మాటలకు అవాక్కైన సబ్యులు




**కలిగిరి, అక్టోబర్26, ప్రభాతవార్త;** కలిగిరి మండల సర్వసబ్య సమావేశం శనివారం యంపిడిఓ కార్యాల యంలో జరిగింది. యంపిడిఓ ప్రత్యుష అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోఅనుకోని సంఘటపై సబ్యులు అవాక్కైనారు. మండల సమావేశంలో వివిదశాకల అదికా రులు వారిశాఖలపరిదిలో జరిగిన వివరా లు తెలియ జేశారు. ఆక్ర మంలోనే మండల వ్యవసాయ శాఖ అదికారి వంతురావడంతో అదికారి మాట్లాడుతూ ప్రస్తుతం రైతులకు వ్యవసాయ సీజన్ వచ్చినందున విత్తనాలు ఎరువులకోసం ప్రభు త్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందాన్నిరు. ఈప్రాంత రైతులకోసం మినుముల 10 క్వింటాల్లు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలుపంపితే ఒక్కక్వింటా మాత్రమే పంపడం జరిగిందన్నారు. ఎరువులుకూడ ప్రభుత్వంమే సరఫరా చేస్తుందని కాలసిన రైతులు ముందుగానే తమకుకావలసిన ఎరువులకు ముందుగానే డబ్బులు చెల్లిస్తే ఎరువులు రైతుపేవాకేంద్రాలకు వస్తాయ న్నారు. రైతులుకొనేయూరియా బస్తా దర రు. 265లు ఉందన్నారు. దీనిపై సబ్యులు ఒక్కసారిగా లేచి ఎరువుల దుకాణాల్లో ఎక్కడాకూడా యూరియాప్రభుత్వం సూసించిన ధరకు ఇవ్వడంలేదని బస్తా రు. 300లు అమ్ముతున్నా అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరించడం ఏమిటనిప్రశ్నించారు. అంతేగాక ఎరువుల ,విత్తనాల అంగళ్లల్లో ఏపురుగుమందులుకొన్నా రసీదులు ఇవ్వడంలేదన్నారు. అదికారులకు తెలిసినా పట్టిచుకోవడంలేదన్నారు. దీనిపై వ్యవసాయ అధికారి మాట్లాడుతూ యూరియా ధర విషయంలో ప్రభుత్వం చెప్పిన ధరకు ఎవ్వరూ ఇవ్వరనిఇది సబ్యులు గుర్తు పెట్టుకోవాలనడంతో అదికారులే ఎరువుల దుకాణదారులకు వస్తానుపలకడమేమిటంటూ సబ్యులుఅవాక్కైనారు. అదికారులు ఇలాుంటే ఇక ఎరువుల దుకానదారులను అడ్డుకునేవారెవరని సభలో చర్చనడిసింది.

## ఉదయగిరి లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**ఉదయగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయగిరి మండల టిడిపి కన్వీనర్ చింతనబోయిన బయన్న యాదవ్ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండలంలో విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు తమకు తాముగా స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వచ్చి తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం తీసుకోవడానికి భారీ సంఖ్యలో ముందుకు రావడం సంతోషంగా ఉందని అన్నారు. తెలుగువారి ఆత్మ గౌరవానికి నిదర్శనంగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అలాంటి పార్టీలో సభ్యత్వం తీసుకోవడం సమాజంలో ఒక గౌరవం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారని అన్నారు. నియోజకవర్గంలో విస్త ృతంగా పర్యటిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించాలని సూచించారని తెలిపారు. ముఖ్యంగా యువత టిడిపి సభ్యత్వాన్ని తీసుకోవడంలో ఉత్సా హం చూపిస్తున్న విధానాన్ని చూస్తే రాబోయే రోజుల్లో టిడిపి పార్టీ ప్రతి పల్లె నుండి ప్రతి మండలం నుండి ప్రతి నియోజకవర్గంలో నుండి రాష్ట్రస్థాయిలో భారీ సంఖ్యలో టిడిపి కుటుంబం ఏకమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రియాజ్ నల్లి పోగు రాజా నలిపోగు నరసింహులు బొజ్జ నరసింహులు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లుల వసూళ్ల కేంద్రాలు యధాతధం

**నెల్లూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త-వైద్యం :** ఆదివారం సెలవు దినం అయినప్పటికి ఏపీఎస్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం విద్యుత్ బిల్లులు వసూల్లు చేసే కేంద్రాలు యధాతథంగా పని చేస్తాయని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ జిల్లా ఈ విజయన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కరెంటు కోత

**నెల్లూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలో పలు చోట్ల మరమ్మత్తులు, చెట్ల కొమ్మల తొలగింపులతో ఆదివారం 33/11 కేవీ, వైఎంసీఏ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ పొగతోట ఫీడర్ 11కేవీ కాంప్లెక్స్ రోడ్డు ఫీడర్‌ల పరిధిలో సోమశేఖరపురం, కాంప్లెక్స్ రోడ్డు, పొగతోట పరిసర ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని నెల్లూరు టౌన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కోర్టు స్థలాలను సర్వే చేయించాలి

### -తహసీల్దార్‌కు న్యాయవాదుల వినతి



**కోవూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఉన్న వివిధ కోర్టులకు సంబంధించి ఎంతమేర స్థలం ఉందో సర్వే చేసి నివేదిక ఇవ్వాలని కోవూరు బార్ అసోసియేషన్ కార్యదర్శి బాబు శనివారం తహసీల్దార్ నిర్మలానంద బాబాకు వినతిపత్రం అందజేశారు. ఇందుకు తహసీల్దార్ స్పందిస్తూ వెంటనే సర్వేయర్ ద్వారా కోర్టులకు సంబంధించి ఎంతమేర స్థలం ఉందో సర్వే చేయించి నివేదిక ఇస్తానని న్యాయవాదులకు సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సునీల్‌కుమార్ , మల్లికార్జునరావు, ఉన్నారు.

## నూతన మార్పులపై విద్యార్థులు దృష్టి సారించాలి




**కోవూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** పవర్ ఇంజనీరింగ్ రంగంలో నూతనంగా ఆవిర్భవిస్తున్న మార్పులను అభివృద్ధి , ఉపాధి అంశాలపై విద్యార్థులు పూర్తి స్థాయిలో అవగాహన చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం కళాశాల ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో సావిస్కర్ 2కే24 సాంకేతిక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు సమకాలీన సాంకేతిక పరిజ్ఞానంతో సరితూగే సాంకేతిక నైపుణ్యాభివృద్ధికి ఈ సదస్సు ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఇటువంటి సదస్సులను ఇంజనీరింగ్ విద్యార్థులు పూర్తిస్థాయిలో ఆకళింపు చేసుకుని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి పి. శ్రీనివాసులురెడ్డి, కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డిలు పలు సూచనలు చేశారు. అడ్మిషన్ డీన్ డాక్టర్ టీఎల్ఎన్ కుమార్, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ టి. రవికుమార్, విభాగాధిపతులు ఉన్నారు. విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

## జిల్లా కలెక్టర్‌ని కలిసిన జిల్లా కోఆర్డినేటర్ సుధీర్ కుమార్



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 26, ప్రబాతవార్త** నెల్లూరు జిల్లా డా. ఎన్టీఆర్ వైద్య సేవా జిల్లా కోఆర్డినేటర్‌గా డా. యస్‌వి సుధీర్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు డా. ఎన్టీఆర్ వైద్య సేవా కేంద్ర కార్యాలయం నుండి శనివారం సుధీర్ కుమార్ జిల్లా కోఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించి, జిల్లా కలెక్టర్‌ని కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన జిల్లా కోఆర్డినేటర్‌ను డిస్ట్రిక్ మేనేజర్, టీం లీడర్లు, కార్యాలయం సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పేదలందరికీ ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా మంజూరు




**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రకారం తెల్లరేషన్ కార్డు కలిగిన పేదలందరికీ ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్రంలో క్రియాశీ ఎల్పీజీ కనెక్షన్ ఆధార్ నెంబరు బియ్యపు కార్డు, ఆధార్ యొక్క ధ్రువీకరణ ఈ నాలుగు అర్హులు కలిగి బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ అనుసంధానమై ఉన్న వారు ఉచితంగా గ్యాస్ సిలిండర్ పొందుటకు అర్హులని 733520 రేషన్ కార్డులు ఉన్నాయని అర్హత మేరకు దీపావళి పండుగ పురస్కరించుకుని ఎల్పిజి గ్యాస్ సిలిండర్లు ఉచితంగా సంవత్సరానికి మూడు సిలిండర్లు పొందవచ్చని ఈ స్కీంలో మొదటి సిలిండర్లు ఈ నెల 31వ తేది నుండి మార్చి 2025 వరకు రెండు వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుండి జూలై 31 లోపు బుకింగ్ చేసుకోవాలని మూడో విడత వచ్చే ఏడాది ఆగస్టు ఒకటి నుండి నవంబర్ 31 లోపు ఉండాలని యాక్టివ్ గ్యాస్ కనెక్షన్ కలిగిన కార్డు, తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్క వినియోగదారుల ప్రభుత్వం వారు ప్రకటించిన మూడు విడుదల సిలిండర్ స్కీములు ప్రతి ఒక్క వినియోగదారుల ప్రభుత్వం వారు ప్రకటించిన మూడు విడతల సిలిండర్ స్కీములు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రతి ఒక్కరు పాజిటివ్ దృక్పధంతో పనిచేయాలి




**బుచ్చి అక్టోబర్ 27 ప్రభాతవార్త** ప్రతి ఒక్కరు పాజిటివ్ దృక్పధంతో పనిచేయాలని నార్త్‌ఆములూరు గొల్లపాళెంలో చైల్డ్ ఆశ్రమం నిర్వాహకులు రామ చంద్రశరత్ పేర్కున్నారు. బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు నార్త్ ఆములూరు గొల్లపాళెంలో చైల్డ్ ఆశ్రమం 30 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనాథలైన పిల్లలు, రైల్వే ప్లాట్‌ఫాం ల మీద ఉన్న పిల్లల్ని తీసుకొని వచ్చి గత వారిని విద్యావంతులుగా తీర్చిదిద్ది వారిని ఉన్నత శిఖాలకు తీసుకొని వెళ్లడం జరిగిందని అన్నారు. పాజిటివ్ దృక్పధంతో పనిచేస్తున్నందున వందలాది మంది అనాథలైన పిల్లలు చక్కటి చదువులు చదివి పోటీ పరీక్షలలో ఎన్నికై జీవితంలో స్థిరపడ్డారని చెప్పారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ ఉద్యోగిగా ఎంపిక కావడం భగవంతుని ఆజ్ఞాగా భావించి పేదలకు అండగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఎంపిడిఓ శ్రీహరి, తహసిల్దారు అంబటి వెంక టేశ్వర్లు, రామ చంద్రశరత్‌ని శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. సచి వాల యం సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ రెవిన్యూ అధికారులు, పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ ముందర పొట్టేమ్మ తల్లి ఉత్సవాలు



**కావలి రూరల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం అన్నగారి పాళెం గ్రామ సమీపాన వేంచేసి ఉన్న అమ్మలగన్న అమ్మ 'శ్రీ ముందర పొట్టేమ్మ తల్లి, దేవతా సహితా శ్రీ గంగమ్మ తల్లులా కుంభాభిషేక మహోత్సవ ఉత్సవాలు మేళ తాళలాలతో , భాజ భజంత్రీలతో భారీ భాణాసంచా పేలుల్లా నడుమ అ త్యంత అంగరంగ వైభవంగా, భక్తి శ్రద్దలతో శనివారం



ప్రారంభం అయ్యా యి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు మొదటి రోజు అమ్మవార్ల కు ఓట్టూరు గ్రామస్తులచే పూలంకరణ చేసి , పొంగల్లు పెట్టి నైవేద్యం సమర్పిం చారు. అనంతరం గణపతి చతుస్టి పూజలు నిర్వహించడంతో ఈ ఉత్సవాలు ప్రారంభం కావడం జరిగింది. ఎంతో భక్తి శ్రద్దలతో జరిగి న గణపతి పూజా కార్యక్రమాల్లో అన్నగారిపాళెం, తుమ్మలపెంట పంచాయతీల ఆలయ కమిటీ సభ్యులు , గ్రామ పంచాయతీల గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ఆలయం, పరిసర ప్రాంతాల్లో ఏర్పాటి చేసిన విద్యుత్ దీపాలంకరణ అందరిని ఎంతో ఆకట్టుకున్నా యి. ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఈ మూడు రోజులు ఎటువంటి ఆటంకాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడమే కాక , బోజన వసతి ని కల్పించడం జరిగింది. అమ్మవార్ల దీవెనలు పొందాలని అక్కడి చుట్టు ప్రక్కల ప్రజలే కాక , ఇతర రాష్ట్రాల నుండి , ఇతర జిల్లాల నుండి భక్తులు తరలివచ్చి పొంగల్లు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవార్ల దీవెనలు ఉంటే అయుఆరోగ్యాలతో, అష్ట ఐశ్వార్యాలతో, సుఖ సంతోషాలతో వర్దిల్లుతారని అధిక సంఖ్యలో భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొనడం జరుగుతుంది.

## నేరేడుపల్లి రహదారి నిర్మాణపనులను పరిశీలన



**వింజమూరు, అక్టోబర్26ప్రభాతవార్త:** వింజమూరు నుండి నేరేడుపల్లి వరకు నిర్మాణంలో ఉన్న పనులను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శనివారం పరిశీలించారు. వింజమూరు లోని లైబ్రరరీ వద్దనుండి 760మీటర్లు తారు రోడ్డు, మిగిలిన రోడ్డుకు ప్యాచ్ వర్క్‌లు చేపడుతున్నారన్నారు. ఎస్‌డిఆర్ఎఫ్ నిధులతో ఈ పనులను చేపట్టామన్నారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతాప్రమా ణా లను పాటించాలన్నారు. త్వరలోనే అధ్వాన్నంగా ఉన్న రోడ్ల దుస్థితిని మార్చి నూతన రహదారి ఏర ఆపటుకు కృషి చేస్తారన్నారు. చల్లా వెంకటే శ్వర్లు, జూపల్లిరాజారావ్, వనిపెంటవెంకటసుబ్బారెడ్డి, తిరుపతాచారి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## భూములను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**వింజమూరు, అక్టోబర్26ప్రభాతవార్త:** వింజమూరు లోని బిసికాలనీ సమీపం లోని పీర్ల మాన్యం, సామాజిక ఆరోగ్యకేంద్రం వద్ద నున్న సిజెఎఫ్ఎస్ భూములను శనివారం జాయింట్ కలెక్టర్ కార్తీక్ , కావలి ఆర్‌డిఓ వంశీకృష్ణలు పరిశీలించారు. గతంలో వైద్యశాల నిర్మాణానికి భూములను ఇచ్చిన రైతులు తమకు ఇంతవరకు భూములు మంజూరు చేయలేదని తామంతా పేదవారమని తమకు భూములు మంజూరు చేస్తే వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తామన్నారు. ఆప్రాంతంలో 25సెంట్లు భూమికి దరఖాస్తు చేసుకున్న ప్రాంతాన్ని పరిశీలించి అనంతరం పీర్ల మాన్యాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ హమీద్, ఆర్ఐ ఇమ్రాన్, సర్వేయర్ రవి, విఆర్‌ఓలు శిరీష, కంచర్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమం కోసమే సభ్యత్వం :ఎమ్మెల్యే




**కందుకూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. ముందుగా పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పిడికిడి వెంకటేశ్వర్లు లక్షరూపాయలతో పార్టీ శాశ్వత సభ్యత్వ కార్డును ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా స్వీకరించడం జరిగింది. కందుకూరు మండలం కొండముడుసుపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పొడపాటి మల్లిఖార్జున, కాకుమాని బసవేశ్వరరావు లక్ష రూపాయలతో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డును ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, పార్టీ మీద అభిమానంతో శాశ్వత సభ్యత్వం స్వీకరించిన ముగ్గురిని ఎమ్మెల్యే అభినందించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు కంద్రా మాల్యాద్రి, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, షేక్ మున్నా, గడ్డం మాలకొండయ్య, పొడపాటి మహేష్, మురారిశెట్టి సుధీర్, ఇతర నాయ కులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదుకు హాజరైన ఎమ్మెల్యే

**కలిగిరి, అక్టోబర్26, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం కలిగిరిలో ప్రారంభించగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ100 రూపాయలతో సభ్యత్వము తీసుకుంటీ రు. 5లక్షలు ఇన్సూరెన్సు వస్తుందన్నారు. తెలుగుదేశం అదినేత చంద్రబాబునాయుడు కార్యకర్తల అబివృద్ధిని ఆకాంక్షిస్తారన్నారు. అందువలన మండలంలో నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ముంమ్మరంగా జరగాలని రాష్ట్రంలో ఉదయగిరి ముందుండాలని పిలుపునిచ్చారు.

## ఆలయ కమిటీలల్లో నాయి బ్రహ్మణులకు స్థానం కల్పించిన సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు



**కావలి రూరల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆలయ కమిటి ల్లో నాయి బ్రహ్మణులకు స్థానం కల్పించి, అండగా నిలిచారని నాయి బ్రహ్మణ నా యకులు , నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి పెనుబాపల వెంకటే శ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఆలయాల్లో బ్రహ్మణుల కు సమానంగా నాయి బ్రహ్మణులకు కూడా నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఆలయ కమిటిల్లో స్థానం కల్పించి , అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కావలి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తు. ప్రజలకు అండగా ఉంటున్న కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

## మాలకొండ ఆదాయం రూ.6.2లక్షలు



**వలేటివారిపాలెం అక్టోబరు 26, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నంద లి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు. తద్వారా సా ్వమివారికి రూ.6,25,180ల మేర ఆదాయం సమకూరింది. ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ నరసింహాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అ ందచేశారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వల న రూ.6,050లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.21,960లు, వివాహేల నిర్వహణ వలన రూ.5,000లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.32,600 లు, వాహనపూజల వలన రూ.4,620లు, ప్రత్యేకదర్శనం రూ.1,92,200లు, స్థల పురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.460లు, రూముల అద్దెలు రూ.32, 620లు, కవర్లు అమ్మకం వలన రూ.5,700లు, అన్నదానం నిమిత్తం రూ.1, 52,880 లు, లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,69,090లు విరాళాలు 2,000లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించినట్లు ఆలయ డీసీ కె.వి సాగర్‌బాబు తెలిపారు.

## ఇసుక, మద్యం, మైనింగ్‌పై మాట్లాడే అర్హత వైసిపి నేతలకెక్కడిది!

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర



**కావలి, అక్టోబర్ 26 ప్రభాతవార్త** ఇసుక, మద్యం, మైనింగ్‌పై మాట్లాడే అర్హత వైసిపి నేతలకెక్కడిదని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచంద్రయాదవ్ ధ్వజమెత్తారు. శనివారం కావలి ఎమ్మెల్యే దగుమాటి కార్యాలయంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం ఇసుక, గ్రావెల్ మాఫియాకు అడ్డాగా మారిందని దుయ్యబట్టారు. ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో వైసిపినేతలు తప్ప ఏ సామాన్య మానవుడు ట్రాక్టర్ ఇసుక తీసుకుపోలేకపోయారన్నారు. ఎద్దులబండితో యిసుక తెచ్చుకోవాలన్నా ఎమ్మెల్యే అనుమతి తప్పనిసరి చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఇసుక మాఫియాను ప్రోత్సహించి ప్రజలను యిబ్బందులకు గురిచేసిన వైసిపి నేతలే నేడు కలెక్టరేట్ దగ్గర ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిబంధనలు మీరి ఇష్టారాజ్యంగా గ్రావెల్‌ను తోలడమేకాక ఒక్క రూపాయి కూడా ప్రభుత్వ ఖజానాకు జమచేయని ఘనులు వైసిపి నేతలనని దుయ్యబట్టారు. ప్రజలపై భారం పడకుండా కూటమి ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సుప్రింకోర్టు ఆదేశాలు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనల మేరకు నాలుగు నెలలపాటు యిసుకపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోయిందన్నారు. అక్టోబర్ 15 వరకు ఎక్కడాకూడా యిసుక రీచ్‌లు ప్రారంభించే అవకాశం లేకపోవడంతో ప్రభుత్వం వాటిపై నిర్ణయం తీసుకోలేక యిబ్బందులు పడిందన్నారు. నేడు పార్టీలకతీతంగా ఎవరైనా ఇసు కను ఉచితంగా పొందే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. అడ్డుకో వద్దని అధికారులకు ఆదేశాలు ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఐదేళ్లపాటు యిసుక, గ్రావెల్ మాఫియాకు అడ్డాగా మార్చిన వైసిపి నేడు పారదర్శకంగా వ్యవహరిస్తున్న టిడిపి ప్రభుత్వాన్ని విమర్శించడం దుర్మార్గమన్నారు.

**టిడిపి జెండా మోసే ప్రతి ఒక్కరికి అండగా ఉండాలన్నదే నారా లోకేష్ ఆకాంక్ష...** తెలుగుదేశం పార్టి జెండా మోసే ప్రతి ఒక్కరికి భరోసా, అండ ఇవ్వాలన్నదే మంత్రి నారా లోకేష్ ఆకాంక్ష అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రయాదవ్ తెలిపారు. దేశంలోని ఏ రాజకీయపార్టి సాహసించలేని విధంగా కార్యకర్తలకోసం సంక్షేమ నిధికి శ్రీకారం చుట్టింది తెలుగుదేశంపార్టి అన్నారు. భారీ మెజార్టి ఇచ్చిన కావలి ప్రజల రుణం తీర్చుకుంటామన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే దగుమాటితో కలిసి ముందుకు వెళతామన్నారు. కావలి కనకపట్నం చేయడానికి మాస్టర్‌ప్లాన్ సిద్ధమని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టి సభ్యత్వ నమోదు కార్యక్రమం రెండేళ్లకొకసారి గత నలభై ఎనిమిదేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డుస్థాయి నుంచి నిర్వహించడం జరుగుతుందన్నారు. అధికారం ప్రతిపక్షంతో సంబంధం లేకుండా ప్రజలపక్షాన నిలిచింది తెలుగుదేశంపార్టి అన్నారు. సమస్యల పరిష్కారం, సంక్షేమం, అభివృద్ధి తెలుగుప్రజల భవిష్యత్తుకోసం తెలుగుదేశంపార్టి తపనపడుతుం దన్నారు. ఆనాడు అన్న నందమూరి తారక రామారావు, నేడు మన అధినేత నారా చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్‌లు ఆనవాయితిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. పార్టి జెండా మోసే కార్యకర్తలు, కుటుంబ పెద్దలను (టిడిపి నేతలు) కోల్పోయిన పిల్లలకు అండగా నిల్చేందుకు ఎన్టిఆర్ మోడల్ స్కూల్ స్థాపించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఘనత నారా చంద్రబాబునాయుడుకి, నారా భువనేశ్వరికి దక్కుతుందన్నారు. ఎన్టిఆర్ ఫౌండేషన్, ఎన్టిఆర్ ట్రస్ట్‌ద్వారా బ్లడ్‌బ్యాంక్, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా యువతి, యువతులకు ఉపాధి అవకాశాలను కల్పించారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా కార్యకర్తల బలంతోనే రాజకీయాలు నడుస్తాయన్నారు. మారిన పరి స్థితులకు అణుగుణంగా సుశిక్షుతులైన సైనికులుగా కార్యకర్తలను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో చంద్రబాబు, లోకేష్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కా వలి రూరల్, అల్లూరు, బోగోలు మండలాల్లో తెలుగుదేశంపార్టికి గతంలో మెజా ర్టిలు రావడం చూశామన్నారు. కాని, కావలి పట్టణంలో భారీస్థాయి మెజార్టి సాధించడం 42 సంవత్సరాలలో తెలుగుదేశంపార్టికి ఇదే మొట్టమొదటిసారి అని బీద రవిచంద్రయాదవ్ తెలిపారు. మనమీద నమ్మకంతోనే ప్రజలు భారీస్థాయి విజయంను అందించారన్నారు. కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, టిడిపి నేతలు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.

## వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**కోవూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** సాంఘిక సంక్షేమ బీసీ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు మెరుగైన సేవలు అందించాలని సీని యర్ సివిల్ జడ్జి పి. చైతన్య తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తర్వుల మేరకు శుక్రవారం కోవూరులోని సాంఘిక సంక్షేమ బీసీ బాల బాలికల వసతి గృహ సముదాయాలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వసతి గృహాల్లో వంట గదులు, వాష్ రూమ్‌లు, స్టాక్ రూమ్‌లు నిశిత పరిశీలన చేపట్టారు. వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంక్షేమాదికారులకు సూచించారు. మరమ్మతులకు గురైన వాష్ రూములను బాగా చేయించుకోవాలని వాటిని ప్రతి రోజూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని , దోమలు రాకుండా కిటికీలకు మ్యాట్ వేసుకోవాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తగు సూచనలు చేశారు. ముఖ్యంగా విద్యార్థులకు ఈ ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల లీగల్ సెల్ అథారిటీ నామినేటివ్ మెంబర్ న్యాయవాది వి. రాంబాబు, సంక్షేమాధికారులు ఉన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**నెల్లూరు, అక్టోబరు26 ప్రభాతవార్త-విద్య** బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి.పద్మావతి పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్దానిక కస్తూర్బా కళాక్షేత్రంలో జిల్లాలోని ప్రభుత్వ , ప్రయివేట్, పాఠశాలలు, కళాశాలల్లో బాలల హక్కుల పరిరక్షణ అమలు, జరుగుతున్న తరీఉపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తొలుత జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావు, ఆర్‌ఐఓ డాక్టర్ ఆదూరి శ్రీనివాసులు, సమగ్రశిక్ష ఏపిఓ ఉషారాణి లతో కలిసి ఆమే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతు మానవవనరులను నైపుణ్యంతో కూడిన మానవ వనరులుగా తీర్చిదిద్ది రేపటి ప్రపంచానికి అందించే గురుతర బాధ్యత ఉపాధ్యా యులదని, సూచించారు. ఈ క్రమంలో బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రదమంగా వారిపైనే ఉంటుందన్నారు. విద్యార్దులను ఒత్తిడికి గురిచేయకుండా చదువుతోపాటూ , నాయకతలక్షణాలను , సృజనాత్మకత పెంపొందించే విదంగా తయారు చేయ్యాలన్నారు. ఇరత విషయాల్లో పిల్లలను వేరొకరితో పొల్చకుండా ఉండాలన్నారు. చదువుల ఒత్తిడి తట్టుకోలేక విద్యార్దులు చనిపోతున్న పరిస్దితులను నిత్యం చూస్తున్నామని దీనిని నివారించేందుకు అందరూ కృషిచేయ్యాలన్నారు. ప్రతి పాఠశాలలో కంప్లెంట్ బాక్స్‌లను ఏర్పాటుచేయ్యాలన్నారు. సమాజంలో విద్యార్దులపై డ్రగ్స్, సెల్‌ఫోన్‌ల ప్రభావం అదికంగా ఉందని దానిని అంత మెందించాలన్నారు. బాలల హక్కుల కోసం కృషిచేయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో మధుబాబు, డిసిఓ జయలక్ష్మీ, డిసిపిఓ సురేష్, డిప్యూటీ డీఈ ఓలు ప్రసన్న లక్ష్మీ, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ల ద్వారా విస్తృతంగా దోమల నివారణకు చర్యలు

### -కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య సేవలను అందిస్తున్నామని కమిషనర్ సూర్యతేజ శనివారం తెలియజేసారు. నగరంలోని వివిధ డివిజనుల్లో పారిశుద్ధ్య కార్మికులు చేరలేని ప్రదేశాల్లో డ్రోన్ల సహాయంతో జరగుతున్న దోమల నివారణ మందు పిచికారీ , ఫాగింగ్ పనులను కమిషనర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమి షనర్ మాట్లాడుతూ ఇరుకు సందులు, ముళ్ల పొదలు, మురుగునీటి ఖాళీ స్థలాలు, బురదమయమైన చిత్తడి ప్రాంతాలలో కార్మికులు చేరుకోలేరని, అందువల్ల ఆయా ప్రాంతాలు దోమల ఎదుగుదలకు ఆవాసంగా మారుతున్నాయని అలాంటి ప్రదేశాల్లో ఫాగింగ్ మరియు దోమల నివారణ మందు పిచికారీ చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మానవ రహిత డ్రోన్లను వినియోగించి దోమల నివారణా చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. ప్రయోగాత్మకంగా సంతపేట, ఇందిరా నగర్, బివి నగర్ తదితర ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా సేవలను విజయవంతంగా పూర్తి చేయగలిగామని, త్వరలో నగర వ్యాప్తంగా ఇదే తరహా చర్యలు చేపట్టనున్నామని కమిషనర్ తెలిపారు.

## టిడిపి సభ్యత్వం కార్యకర్తకు ధీమా



**వింజమూరు, అక్టోబర్26ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ సభ్యత్వం కార్యకర్తలకు ధీమాగా నిలుస్తుందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం వింజమూరు పంచాయతీ పరిధిలోని వెలమ బజారులో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి సభ్యత్వ నమోదు పండుగ వాతావరణంలో మొదలైందన్నారు. ప్రతి కార్యకర్తకు సభ్యత్వం వారి కుటుంబానికి శ్రీరామరక్షగా నిలవనుందన్నారు. టిడిపి అత్యధిక శాతం బడుగు, బలహీన వర్గాలకు చెందిన పార్టీగా ఉండడంతో పార్టీలోని సభ్యులకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ భరోసా కల్పించేందుకు సభ్యత్వ నమోదును చేపట్టామన్నారు. టిడిపి నాయకులు సభ్యత్వం ఒక బృహత్తర కార్యక్రమమని, ఈ రోజునుండి ప్రారంభమైన ఈ నమోదు ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కేవలం 100రూపాయలు సభ్యత్వం తీసుకోవడం ద్వారా ప్రమాదవశాత్తు మరణిస్తే 5లక్షల రూపాయల మేర భీమా , 10వేల రూపాయలు మట్టి ఖర్చులకు అందిస్తారన్నారు. భారతదేశంలోనే 5లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పించిన పార్టీ టిడిపినే అన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు , మాజీ కన్వీనర్లు యన్నం రామచంద్రారెడ్డి, గూడా నరసారెడ్డి, యువ నాయకులు గణపం సుదర్శన్‌రెడ్డి, మాజీ సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, ఐటిడిపి జిల్లా కార్యదర్శి రసూల్, నాయకులు ఎంఎస్‌నాయుడు, వెంకటసుబ్బారెడ్డి, గురజాల వాసునాయుడు, చేబ్రోలు వసంతరావ్, షేక్ తిరుపతాచారి, పి.మాల్యాద్రినాయుడు, పి.ఆనంద్, నీలం పెరుమాళ్ళు, డి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.